# పరిశోధనకు వేలిముద్రలే కీలకం

## సీపీ తఫ్సీర్ ఇక్బాల్

**ఖమ్మంక్రైం:** నేర పరిశోధనకు వేలిముద్రలే అత్యంత కీలకమైన ఆధారమని పోలీస్ కమిషనర్ తఫ్సీర్ ఇక్బాల్ అన్నారు. జిల్లాలో ఇప్పటివరకు అందుబాటులో ఉన్న అధునాతన పామ్ ప్రింట్ లైవ్ స్కానర్లు, మొబైల్ చెక్ డివైస్ పరికరాలకు తోడు మరిన్ని లైవ్ స్కానర్లు అందుబాటులోకి రావడంతో ప్రతి పోలీస్‌స్టేషన్‌లో పూర్తిస్థాయిలో వినియోగించే విధంగా చర్యలు చేపట్టారు. అందులో భాగంగానే లైవ్ స్కానర్ పనితీరును సీపీ పరిశీలించారు. నగరంలోని పోలీస్ కమిషనర్ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వివిధ పోలీస్‌స్టేషన్ల ఎస్‌హెచ్‌ఓలకు లైవ్ స్కానర్లు అందజేశారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ రాష్ట్ర పోలీసులు వినియోగిస్తున్న మరో అత్యుత్తమ సాంకేతిక ఉపకరణం పామ్ ప్రింట్ లైవ్ స్కానర్ అని, దీని ద్వారా డిజిటల్ రూపంలో వేలిముద్రలు, అరచేతి ముద్రలతోపాటు ఫొటోలను సేకరిస్తారని తెలిపారు. ఇది ఉపయోగంలోకి రావడంతో కాగితంపై ఫింగర్ ప్రింట్ తీసుకునే పద్ధతికి స్వస్తి పలికినట్లయిందన్నారు. దీనికితోడు



మొబైల్ చెక్ డివైస్ పనితీరును పరిశీలిస్తున్న సీపీ

తెలంగాణ పోలీసులు పాస్‌పోర్ట్ ధ్రువీకరణలో 'మొబైల్ సెక్యూరిటీ చెక్' వ్యవస్థను ఇప్పటికే వినియోగిస్తున్నారని తెలిపారు. అలాగే రోడ్లపై అనుమానాస్పదంగా తిరిగే వ్యక్తులకు నేర చరిత్ర ఉందా? లేదా? అనేది ఈ వ్యవస్థతో క్షణాల్లో నిర్ధారించుకోవచ్చన్నారు. జిల్లాలో 26 పామ్ ప్రింట్ లైవ్ స్కానర్లు, 40 మొబైల్ చెక్ డివైస్ పరికరాలు అందజేసినట్లు ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ(అడ్మిన్) ఇంజారపు పూజ, సీసీఆర్బీ ఏసీపీ నాయక్, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ ప్రసన్నకుమార్, ఫింగర్ ప్రింట్ యూనిట్ ఎస్సై నరేష్ పాల్గొన్నారు.

సాక్షి
SAKSHI TELUGU DAILY
Thu, 04 March 2021
https://epaper.sakshi.com/c/61409653